జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

సోమవారం 05-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :219 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : కాసే అమృత

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## ఒలింపిక్స్-2036



## నిర్వహణకు భారత్

### సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

వారణాసి: ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్ - 17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు. పేజి 2లో ▶

## నల్లమల సాగర్‌పై

### సుప్రీంకోర్టులో 5న విచారణ..


### సీఎం రేవంత్ కసరత్తు



హైదరాబాద్: పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. పేజి 2లో ▶

- **సుప్రీంకోర్టులో విచారణ:** పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది.
- **ముంబైలో భేటీ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమై వ్యూహరచన చేశారు.
- **ప్రధాన అభ్యంతరం:** ఎటువంటి అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ఈ లింక్ ప్రాజెక్టు పనులు, విస్తరణ చేపట్టడంపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## బుద్ధుడు అందరివాడు: మోదీ



ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోదీ

దిల్లీ: బుద్ధ భగవానుడి వివేకం, ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 1898లో భారత్, నేపాల్ సరిహద్దులోని పిపరహ్వా వద్ద బయటపడిన బుద్ధ అవశేషాల అంతర్జాతీయ ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. "ద లైట్ అండ్ ద లోటస్: ద రెలిక్స్ ఆఫ్ ద అవేకన్డ్ వన్" అనే శీర్షికతో దక్షిణ దిల్లీలోని కిలా రాయ్ పిథౌరాలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ప్రజలందరి సమైక్యతా సాధకుడన్నారు. "భారత దేశానికి సంబంధించినంత వరకూ బుద్ధ భగవానుడి అవశేషాలు కేవలం కళాఖండాలు మాత్రమే కావు.. అవి మన ఘనమైన వారసత్వ సంపద, నాగరికతలో భాగం" అని ప్రధాని పేర్కొన్నారు. పేజి 2లో ▶

### ఎంజీనరేగా బచావో సంగ్రాం సమన్వయ కమిటీ సభ్యురాలిగా మంత్రి సీతక్క



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన వీబీ-జీరాంజీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమైందిజ. ఈ నేపథ్యంలో ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 25వరకు దేశవ్యాప్తంగా పేజి 2లో

### వినూత్న సంస్కరణలతో సంక్షమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా



అమరావతి: వినూత్న సంస్కరణలతో కొత్త పథకాలు అమలు చేస్తున్నామని ఏపీ సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2లో

### సీఎం రేవంత్‌కు 'నీటిపారుదల'పై కనీస అవగాహన లేదు: కేటీఆర్



హైదరాబాద్: సర్వ భ్రష్ట ప్రభుత్వానికి నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. "శాసనసభలో సీఎం మాట్లాడే భాష సరిగా లేదు. అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిడుతున్నారు. వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు. ముఖ్యమంత్రికి నీటిపారుదల రంగంపై కనీస అవగాహన లేదు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా ఏమీ తెలియదు. తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి ప్రాణాలు ఇస్తానంటున్నారు. ఇప్పటివరకు తీసిన ప్రాణాలు చాలు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కృష్ణా జలాలపై

### త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్: కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతానని ఏపీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని సాయిబాబా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సీఎం చంద్రబాబు ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని సాయిబాబా నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతి సందర్భంలోనూ స్వాగతం పలికి, తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. అయన చివరి శ్వాస వరకు పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.



## ఒక్క మాట అన్నందుకే..

### సభను బాయ్‌కాట్ చేస్తారా?: హరీశ్‌పై కవిత ఫైర్



2లో

# సంపాదకీయం

## వస్త్రధారణ స్వేచ్ఛే.. మహిళా సాధికారతా?

మన దేశంలో వైద్య వృత్తిలో ఉన్న వారికి భారతీయ వైద్య మండలి డ్రెస్ కోడ్ నిర్ణయించింది. పురుషులైతే జీన్స్ ప్యాంట్, టీ షర్టులు వంటి ఫ్యాషనబుల్ దుస్తులు ధరించకూడదు. మహిళలైతే మితి మీరిన అలంకరణ చేసుకోకూడదు. గోళ్లు పెంచుకొని నెయిల్ పాలిష్ వేసుకోకూడదన్న నిబంధనలూ ఉన్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. రోగులకు వైద్యులపై గౌరవ భావం ఏర్పడాలి. వైద్యో నారాయణో హరిః అంటారు. అంటే వారిలో దేవుడిని మాత్రమే రోగులు చూడాలన్న ఉద్దేశంతో ఇలాంటి నియమ నిబంధనలు పెట్టారు. యాప్రాన్ ధరించి కనపడే వైద్యుల పట్ల మనకు తెలియకుండానే గౌరవ భావం ఏర్పడుతుంది.న్యాయమూర్తులకూ డ్రెస్ కోడ్ ఉంది. న్యాయమూర్తులను చూడగానే లేచి నిలబడి గౌరవించాలన్న ఉద్దేశంతో డ్రెస్ కోడ్ పెట్టి ఉంటారు. వస్త్రధారణ విషయంలో మాకు స్వేచ్ఛ లేదా అని న్యాయమూర్తులు, వైద్యులు వంటి ఉన్నత వృత్తుల్లో ఉన్నవారు చిట్టి పొట్టి దుస్తులు ధరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి..

నిండు సభలో ఒక మహిళ చీర లాగినందుకు మహాభారత సంగ్రామం జరిగింది. అది ద్వాపర యుగం. మహిళలు జన సమూహంలోకి వెళ్లినప్పుడు చీర కట్టుకుంటే మంచిది అన్నందుకు మాటల యుద్ధం జరుగుతోంది. ఇది కలియుగం! యుగ ధర్మంలో ఎంత తేడా! మహిళల వస్త్రధారణపై సినీ నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై ప్రస్తుతం తెలుగునాట మాటల యుద్ధం జరుగుతోంది. శివాజీ చేయరాని తప్పు చేసినట్టుగా కొంతమంది అభినవ కందుకూరి వీరేశలింగం పంతుళ్లు కొద్ది మంది మహిళల తరపున వత్తాసు పలుకుతున్నారు. సమాజంలో అత్యధికులు శివాజీకి మద్దతుగా నిలిచారు. మొత్తంగా సోషల్ మీడియాలో ఇదొక ప్రధానాంశంగా మారింది. ఒక ప్రారంభోత్సవ కార్యక్రమానికి పొట్టి దుస్తులతో వచ్చిన సినిమా నటి నిధి అగర్వాల్ అభిమానుల అత్యుత్సాహం వల్ల ఇబ్బందిపడ్డారు. ఆ సంఘటనను దృష్టిలో ఉంచుకొని మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ కొన్ని వ్యాఖ్యలు చేశారు. జన సమూహంలోకి వెళ్లినప్పుడు సినిమా హీరోయిన్లు ఒళ్లు కనపడకుండా చీర కట్టుకుంటే హుందాగా ఉంటుందన్నది ఆయన అభిప్రాయం. సినిమా అంటేనే గ్లామర్ ఫీల్డ్. ప్రారంభోత్సవాలకు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి హీరోయిన్లను పిలిచేది కూడా గ్లామర్‌తో వారు ప్రజలను ఆకర్షిస్తారనే. ఈ క్రమంలో కొన్ని అపశ్రుతులు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా నిధి అగర్వాల్, సమంత వంటి వారు అభిమానుల అత్యుత్సాహంతో ఇబ్బందిపడ్డారు. దీంతో హీరోయిన్లు ఇబ్బంది పడకూడదంటే వస్త్రధారణ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సినీ నటుడు శివాజీ ఉచిత సలహా ఇచ్చారు. అంతే... 'మేం ఎలాంటి దుస్తులు ధరించాలో చెప్పడానికి నువ్వెవరు?' అంటూ కొంత మంది సినిమా పరిశ్రమకు చెందిన మహిళలు మండిపడ్డారు. వారికి మద్దతుగా నాగబాబు, ప్రకాశ్‌రాజ్ వంటి అభినవ వీరేశలింగం పంతుళ్లు నోరు విప్పారు. 'వస్త్రధారణ విషయంలో మహిళలను కట్టడి చేయడం ఏమిటి? ఎటువంటి దుస్తులు ధరించాలో నిర్ణయించుకొనే హక్కు మహిళలకు లేదా?' అని మండిపడ్డారు. పురుషుల వక్ర, సంకుచిత దృష్టికి ఇదే నిదర్శనమని నిందించారు. మహిళా సాధికారత అంటే అంగాంగ ప్రదర్శనే అన్నట్టుగా శివాజీని విమర్శించినవాళ్లు మాట్లాడారు. దీంతో కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు? అని భావించిన శివాజీ ఇకపై తన నోటికి తాళం వేసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఎవరు తప్పు? ఎవరు ఒప్పు? అని తేల్చడం ఎలా?

**మారుతున్న కాలం...**

ద్వాపర యుగంలో ద్రౌపదిని నిండు సభకు ఈడ్చుకు వచ్చి దుర్యోధన, దుశ్శాసనులు వస్త్రాపహరణకు పాల్పడినందుకు మహాభారత సంగ్రామం జరిగిందని చదివాంఉవిన్నాం. ఒక మహిళను అవమానించినందుకు కౌరవులు మూల్యం చెల్లించుకున్నారు. ద్వాపర యుగంలోనైనా, కలియుగంలోనైనా మహిళలను అవమానించినవారు మూల్యం చెల్లించుకోక తప్పదని అనేక సంఘటనలు రుజువు చేశాయి. వర్తమానంలోకి వస్తే, మహిళల వస్త్రధారణ గత కొంత కాలంగా వివాదమవుతోంది. పురుషులను రెచ్చగొట్టే విధంగా కాకుండా మహిళలు నిండుగా దుస్తులు ధరించాలని కొంతమంది వ్యాఖ్యానించడం, దానిపై అభ్యుదయ మహిళలుగా చెప్పుకునే వారు మండిపడటం, వారికి మద్దతుగా అభినవ కందుకూరి వీరేశలింగం పంతుళ్లు గొంతెత్తడం చూస్తున్నాం. కాలానుగుణంగా మనుషుల జీవన విధానంలో మార్పులు వస్తున్నాయి. అందులో వస్త్రధారణ కూడా ఒకటి. ఆది మానవులు దుస్తులే ధరించలేదు. ఆ తర్వాత శరీరాన్ని కప్పుకోవడానికి ఆకులు, జంతు చర్మాలు కట్టుకొనేవారు. నాగరికత అభివృద్ధి చెందిన కొద్దీ వస్త్రధారణలో మార్పులు వచ్చాయి. వస్త్రధారణ అనేది నాగరికతకు చిహ్నంగా మారింది. మన దేశంలో పురుషులు పంచెలు కట్టుకోవడం, మహిళలు చీరలు కట్టుకోవడం సంప్రదాయంగా చాలా కాలం పాటు పరిఢవిల్లింది. ఈ క్రమంలో వృత్తులలో మార్పులు వచ్చాయి. మరింత సౌకర్యవంతంగా ఉండటంకోసం పురుషులు పంచెకట్టుకు స్వస్తి చెప్పి ప్యాంట్లు ధరించడం మొదలు పెట్టారు. మహిళలు కూడా ఉద్యోగాలు, వ్యాపారాలలో పురుషులతో సమానంగా ఎదిగారు. దీంతో వారి వస్త్రధారణలో కూడా మార్పులు వచ్చాయి. మహిళలైనా, పురుషులైనా సౌకర్యంగా ఉండటం కోసం వస్త్రధారణలో మార్పులు ఎంచుకున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. ఇటీవలి కాలంలో కొంత మంది మహిళలు మరీ పొదుపుగా చిట్టి పొట్టి దుస్తులు ధరిస్తున్నారు. ఇది అడపా దడపా వివాదం అవుతోంది. వస్త్రధారణ వ్యక్తిగతం. ఎవరి ఇష్టం వారిది అనడంలో సందేహం లేదు. అయితే, సమాజంలోని స్థితిగతులు, మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కొంచెమైనా పరిగణనలోకి తీసుకోవాలి.

**బాధ్యత ఎవరిది?**

సినీ నటుడు శివాజీని విమర్శించిన వారి విషయానికి వద్దాం! ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వెళ్లే హీరోయిన్లు దుస్తుల విషయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం లేదా? మహిళలు వారికి ఇష్టమైన దుస్తులు ధరించవచ్చు. కాకపోతే బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. స్వీయ రక్షణ ఏర్పాటు చేసుకోవాలి అని నాగబాబు కూడా సెలవిచ్చారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొనే 'అడుసు తొక్కనేల కాలు కడగనేల' అనే సామెత వచ్చి ఉంటుంది. సినిమా అంటేనే గ్లామర్ ఫీల్డు. అందునా మహిళా నటులు బయటికొస్తే వారిని చూడటానికి జనం ఎగబడతారు. ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ మాటల్లో చెప్పాలంటే, ఫ్యాన్స్ అనేవాళ్లు కొన్ని సందర్భాలలో దారుణంగా వ్యవహరిస్తారు. హీరోలను కూడా ఇబ్బందులపాలు చేస్తారు. పిసికేస్తారు. అందుకే తనపైకి ఎగబడే ఫ్యాన్స్‌ను ప్రముఖ హీరో బాలకృష్ణ కొడుతుంటారని పూరీ జగన్నాథ్ అన్నారు. ఈ క్రమంలో హీరోయిన్ల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అలాంటప్పుడు నాగబాబు చెబుతున్నట్టుగా స్వీయ రక్షణ చేసుకోవాల్సింది హీరోయిన్లే కదా? జరగరానిది జరిగితే బాధ పడాల్సింది ఎవరు? అభిమానం ముసుగులో ఎవరైనా హద్దు మీరి ప్రవర్తిస్తే ఇబ్బందిపడేది ఎవరో నాగబాబు, ప్రకాశ్‌రాజ్‌లకు తెలియదా? జన సమూహంలోకి వెళ్లినప్పుడు చీర కట్టులో వెళితే మంచిదని సలహా ఇవ్వడం తప్పు ఎందుకవుతుంది? చిట్టి పొట్టి బట్టలతో కనపడిన హీరోయిన్లపైకి జనం ఎగబడి అది తొక్కిసలాటలకు దారితీస్తే పరిస్థితి ఏమిటి? తొక్కిసలాటలో ఏమైనా జరగొచ్చు కదా? మహిళా సాధికారత అంటే ఏమిటి? వస్త్రధారణ విషయంలో కట్టుబాటు అవసరమా? లేదా? స్వేచ్ఛ అంటే ఏమిటి? వంటి అంశాలు శివాజీ పుణ్యమా అని మళ్లీ చర్చనీయాంశం అయ్యాయి. సృష్టి ధర్మం కారణంగా మహిళలు శారీరకంగా పురుషులకంటే బలహీనులు అయితే అయి ఉండవచ్చునుగానీ, మిగతా విషయాలలో కాదు. సమాన అవకాశాలు కల్పిస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారని చరిత్ర రుజువు చేసింది. పాలనలో కూడా పురుషులకు తాము ఏం తీసిపోమని అనేక మంది మహిళా నాయకులు రుజువు చేసుకున్నారు. ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, సిరిమావో బండారునాయకే వంటి శక్తిమంతమైన మహిళా నాయకులను చూశాం. అంతర్జాతీయంగా పేరొందిన కంపెనీలకు మహిళలు సారథ్యం వహిస్తున్నారు. అవకాశం లభించాలేగానీ మహిళలు సమర్థంగా పనిచేస్తారని అనేక సందర్భాలలో రుజువైంది. దురదృష్టవశాత్తు మహిళా సాధికారతకు నిర్వచనాన్ని కొందరు మార్చివేస్తున్నారు. వస్త్రధారణకు, మహిళా సాధికారతకు సంబంధం ఏమిటి? శరీర భాగాలను... అది స్త్రీలైనా, పురుషులైనా ప్రదర్శించడం వాంఛనీయమా? వస్త్రధారణలో విచ్చలవిడితనం సాధికారత, స్వేచ్ఛ ఎలా అవుతుంది? అదే నిజమైతే పర్యవసానాలకు కూడా సిద్ధం కావాలి కదా?

**సంస్కృతి.. సంబంధాలు!**

పాశ్చాత్య దేశాల సంస్కృతి వేరుఉ మన దేశ సంస్కృతి వేరు. అనాదిగా మనకంటూ ఏర్పరుచుకున్న సంస్కృతి, కట్టుబాట్లకు అలవాటుపడిన మనం అంగ ప్రదర్శన చేసే వారి పట్ల చులకనభావంతో వ్యవహరిస్తాం. అంతే కాదు, మన దేశంలో వృత్తులను బట్టి డ్రెస్ కోడ్ పెట్టుకున్నాం. బహిరంగ ప్రదేశాలలో ఎలా ఉండకూడదో నిర్ణయించుకున్నాం.

## వినూత్న సంస్కరణలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా

మొదటి పేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించామని వెల్లడించారు. పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎన్ఎస్ఎఫ్‌డీసీ రుణాలు తీసుకున్నవారికి రూ.40 కోట్ల వడ్డీ మాఫీ చేశామని గుర్తుచేశారు. "చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో అంబేడ్కర్ గురుకులాలు, సంక్షమ వసతి గృహాలకు మరమ్మతులు చేశాం. రూ.60 కోట్లతో గురుకులాలు, వసతి గృహాల్లో ఆర్‌వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందిస్తున్నాం. రూ.105 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం.

వైకాపా హయాంలో ఒక్క హాస్టల్ నిర్మించలేదు. కనీసం హాస్టళ్లకి మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం పెంచేందుకు కొత్తగా శానిటరీ వర్కర్స్‌ను నియమిస్తున్నాం. ఐఐటీ, నీట్‌లో తృటిలో అవకాశం చేజారిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. నర్సింగ్ విద్యార్థులకు ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో 340 మంది ఎస్సీ, ఎస్టీ యువతకు సివిల్స్ ఉచిత కోచింగ్ అందిస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు ప్రకటించాం. దివ్యాంగులకు ఉచితంగా 1750 త్రీ వీలర్స్ పంపిణీ చేయనున్నాం. ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పారు.

## ఒక్క మాట అన్నందుకే.. సభను బాయ్‌కాట్ చేస్తారా?: హరీశ్‌పై కవిత ఫైర్

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట: అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా కృష్ణానీటిపై ప్రభుత్వం అబద్ధాలు చెప్పిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సూర్యాపేటలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

**అది ఎవరి నిర్ణయం..?**

"వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక్క మాట అన్నందుకు అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తారా? ఆ అంశంపై వాకౌట్ చేస్తే తరువాత సభకు రావచ్చు కదా.. మిగతా బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా..? సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీశ్ రావుదేనా? బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ ఓ గుంపును తయారు చేస్తున్నారు. బాయ్‌కాట్ నిర్ణయం అధిష్ఠానానిదే అయితే.. అది మంచిది కాదు. బయట సభలు పెడుతూ.. చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదు. కృష్ణా పంపకాల్లో హక్కులు తగ్గించి హరీశ్ సంతకం ఎందుకు పెట్టారో చెప్పి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేయాల్సింది. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి మార్పు చేశారు. హరీశ్ నిర్ణయాలతో సాగు నీటి ప్రాజెక్టులకు తీవ్రం నష్టం జరిగింది" అని కవిత విమర్శించారు.

"కేసీఆర్ తప్పులు చేశారనే వాదన తప్ప కృష్ణానది నీటి వాటాపై చర్చ లేదు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారు. కృష్ణాపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో పేచీ ఉంటే.. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరించడం లేదు? గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టు జాతీయ హోదాను తొలగించాలని, ఆల్మట్టి ఎత్తు తగ్గించాలని తీర్మానం చేయాలి" అని కవిత వ్యాఖ్యానించారు.

# కృష్ణా జలాలపై

### త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

సమైక్య రాష్ట్రంలో వికలాంగుల కమిటీ చైర్మన్ గా సేవలందించడం అభినందనీయమన్నారు. సాయిబాబా కుటుంబం చాలా సమస్యల్లో ఉన్నట్లు తెలిసిందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాయిబాబా ఇంటి నుంచి తిరిగి వెళ్తుండగా.. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. త్వరలోనే అన్ని విషయాలు చెబుతానని పేర్కొన్నారు.

## ఆ కంటెంట్‌ను తొలగించి.. దానిని అప్‌లోడ్ చేసిన అకౌంట్లను సస్పెండ్ చేస్తాం: ఎక్స్



దిల్లీ: ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' కీలక ప్రకటన చేసింది. తమ వేదికపై పోస్టు చేసిన చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను పూర్తిగా తొలగించడంతోపాటు.. వాటిని అప్‌లోడ్ చేసిన ఖాతాలను శాశ్వతంగా సస్పెండ్ చేస్తామని వెల్లడించింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు 'ఎక్స్ గ్లోబల్ గవర్న్‌మెంట్ అఫైర్స్' ఖాతా ద్వారా ఈ ప్రకటన విడుదల చేసింది.

అంతకుముందు తమ ఏఐ సేవలు గ్రోక్‌ను ఉపయోగించి అశ్లీల కంటెంట్ సృష్టించినవారిపై, నేరుగా అలాంటి వాటిని అప్‌లోడ్ చేసిన వారిపై ఒకే రకరమైన చర్యలు తీసుకుంటామని ఎలాన్ మస్క్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అనంతరం గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ కూడా స్పందిస్తూ చట్టవిరుద్ధ కంటెంట్ ఉన్న ఖాతాలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. ఎక్స్ నియమాలకు సంబంధించిన లింక్‌ను కూడా షేర్ చేసింది.

గ్రోక్‌తో చట్టవిరుద్ధ కంటెంట్ సృష్టిస్తే కఠిన చర్యలు: ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఎక్స్ వేదికపై స్థానిక చట్టాలకు విరుద్ధంగా అశ్లీల, అనుచిత కంటెంట్ పెరుగుతున్నట్లు భారత ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా గ్రోక్ ఏఐతో మహిళలపై అసభ్యకర చిత్రాలు సృష్టించి పోస్టులు చేసిన ఘటనలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే జనవరి 2న ఎక్స్‌కు నోటీసులు జారీ చేసింది. గ్రోక్‌తో రూపొందించిన అసభ్య కంటెంట్‌ను తొలగించాలని, దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని దీనిలో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎక్స్ చర్యలు చేపట్టింది.

## ఒలింపిక్స్-2036 నిర్వహణకు భారత్ సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు.జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుద్ధుడు అందరివాడు: మోదీ

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ధ పండితులు, వివిధ దేశాల దౌత్యవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. దాదాపు 125 ఏళ్ల అనంతరం ఈ పవిత్ర అవశేషాలు భారత్‌కు తిరిగి వచ్చాయని ప్రధానమంత్రి అన్నారు. ఈ అవశేషాలు బౌద్ధ జనాభా అధికంగా ఉన్న వియత్నాం, థాయ్‌లాండ్ తదితర దేశాల్లో ప్రదర్శితమయ్యాయని తెలిపారు. భారతదేశం కేవలం బౌద్ధ అవశేషాల సంరక్షకురాలే కాదు, బౌద్ధ సంస్కృతిని సజీవంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతనూ నిర్వర్తిస్తోందని చెప్పారు. బుద్ధుడు తన ప్రవచనాలను వినిపించడం కోసం ఉపయోగించిన పాలీ భాషకు తమ ప్రభుత్వం శాస్త్రీయ భాషగా ప్రత్యేకస్థాయి కల్పించిందన్నారు.

## వచ్చే ఏడాది మారిషస్ వేదికగా నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు

తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోన్న చర్యలు సరిపోవని, మరిన్ని చర్యలు తీసుకుని భాషను అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే ఏడాది మారిషస్‌లో నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు జరపాలని తీర్మానించారు.

గుంటూరులో రెండో రోజు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పలువురు ప్రముఖులు, భాషాభిమానులు, సాహితీ వేత్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య పాల్గొన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుభాష ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూనే.. భాషాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజలు తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తూ ప్రసంగించారు. తెలుగు భాషాభివృద్ధి సహా తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలు కొనసాగించాల్సిన ఆవశ్యకతను చింతకాయల అయ్యన్న పాత్రుడు వివరించారు. ఇతర దేశాల్లో ఉండేవారే మన పండుగలను ఘనంగా జరుపుకొంటున్నారని, తెలుగు రాష్ట్రాల్లోని వారే తెలుగు పండుగలను మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను మాత్రం రాత్రంతా ఘనంగా చేసుకుంటున్న ప్రజలు.. ఆ స్థాయిలో ఉగాది, దసరా, సంక్రాంతి పండుగలను ఘనంగా నిర్వహించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలను ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటాలని సూచించారు.

పిల్లలకు మాతృభాష తప్పనిసరిగా నేర్పించాలి: జస్టిస్ జయసూర్య

తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాష తెలుగును తప్పని సరిగా నేర్పించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కోరారు. కొందరు తెలుగు భాషను విస్మరిస్తూ ఆంగ్ల భాషను ప్రోత్సహిస్తున్నారని.. ఇది సరికాదని పేర్కొన్నారు. ఆంగ్లం నేర్చుకోవచ్చు... కానీ మాతృభాష తెలుగును ఎప్పటికీ విస్మరించకూడదని సూచించారు. మాతృభాషను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న ఆయన.. తెలుగు పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

# నల్లమల సాగర్‌పై

## సుప్రీంకోర్టులో 5న విచారణ..

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ముంబయిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను అప్రమత్తం చేశారు.అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. ఈ అంశాల్లో కేంద్ర జలసంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ప్రస్తావించింది.

## ఎంజీనరేగా బచావో సంగ్రాం సమన్వయ కమిటీ సభ్యురాలిగా మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

'ఎంజీనరేగా బచావో సంగ్రాం' ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షంచేందుకు ఏఐసీసీ అధిష్ఠానం 9 మంది సభ్యులతో జాతీయస్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటుచేసింది. సీనియర్ నేత అజయ్ మాకెన్ సమన్వయకర్తగా వ్యవహరించే ఈ కమిటీలో సభ్యురాలిగా తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క నియమితులయ్యారు. మాజీ కేంద్రమంత్రి జైరాంరమేష్, మాజీ ఎంపీలు సందీప్ దీక్షత్, ఉదిత్‌రాజ్, కర్ణాటకమంత్రి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గే, ఝార?ండ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దీపికా పాండేసింగ్, రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఛైర్‌పర్సన్ సునీల్‌పన్వర్, యూత్‌కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మనీష్‌శర్మలు ఇందులో సభ్యులుగా నియమితులయ్యారు.

# మౌన వీరులు ఉ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ సేవలకు సమాజం సెల్యూట్

(సందేశం టైమ్స్ ప్రత్యేక కథనం)

టైక్వాండో, కరాటే, జూడో తదితర మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ద్వారా పిల్లలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణను నేర్చుకుంటున్నప్పటికీ, ఆ విద్యను అందిస్తున్న మార్షల్ ఆర్ట్స్ కోచ్‌లు మాత్రం తీవ్ర ఆర్థిక, సామాజిక కష్టాలను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చోట్ల జీతం లేకుండా, ప్రైవేట్ స్కూళ్లలో తక్కువ పారితోషికంతో పనిచేస్తూ, మరికొందరు స్వయంగా గ్రౌండ్‌లు అద్దెకు తీసుకుని, విద్యార్థుల తల్లిదండ్రులపై ఆధారపడి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇది ఒక



సాధారణ ఉద్యోగం కాకుండా, పూర్తిగా త్యాగంతో కూడిన జీవన విధానంగా మారింది. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించినప్పుడు ప్రశంసలు, గుర్తింపులు అందరూ పొందుతున్నా, ఆ విజయాల వెనుక కీలక పాత్ర పోషించిన కోచ్‌ల సేవలు మాత్రం ఎక్కువగా గుర్తింపుకు నోచుకోకుండా మిగిలిపోతున్నాయి. శారీరకంగా తీవ్ర శ్రమను భరించి, తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పిల్లల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ నిజంగా సమాజానికి మౌన వీరులుగా నిలుస్తున్నారు. స్థిర ఆదాయం లేకపోవడం, పెన్షన్ లేదా ఆరోగ్య భద్రత వంటి సదుపాయాలు లేకపోయినా, "నా విద్యార్థి ఒక రోజు దేశానికి పేరు తీసుకురావాలి" అన్న ఆశయంతో వారు నిరంతరం శిక్షణ అందిస్తున్నారు. వారి వ్యక్తిగత జీవితాలు త్యాగాలతో నిండి ఉన్నప్పటికీ, మార్షల్ ఆర్ట్స్‌పై ఉన్న ప్రేమ, బాధ్యత వారిని ముందుకు నడిపిస్తోంది. మార్షల్ ఆర్ట్స్ కోచ్‌లు కేవలం శిక్షకులు మాత్రమే కాకుండా, క్రమశిక్షణ గల పౌరులను తీర్చిదిద్దే సమాజ నిర్మాణ కార్మికులుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, విద్యాశాఖ, క్రీడాశాఖలు వారి సేవలను గుర్తించి గౌరవ వేతనం, స్థిర ఉద్యోగ అవకాశాలు, సామాజిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు క్రీడాభిమానులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ అందిస్తున్న సేవలకు సమాజం తగిన గౌరవం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, వారి శ్రమకు గుర్తింపే భవిష్యత్తు తరాలకు భద్రత అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మాజీ కౌన్సిలర్

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4జనవరి

సంగారెడ్డి జిల్లా అందోల్ఉజోగిపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ చేతుల మీదుగా సిరి క్యాలెండర్‌ను



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ తుడం రాములు, కాంగ్రెస్ నాయకులు ఎలాగోరి సత్యం, కుమ్మరి నర్సింహులు, తుడం అశోక్, పుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్పంచ్ సంతోష ఆంజనేయులు అభినందన మహోత్సవ సభ

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4

జనవరి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని సాయి పేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్ అల్లూరి సంతోష ఆంజనేయులు గారికి ఆదివారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వార్డు సభ్యులందరికీ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి సేవలందించిన గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లను వేదికపైకి ఆహ్వానించి శాలువాలతో గౌరవించగా, సభకు హాజరైన వారందరికీ విందు ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కాంగ్రెస్ యువ, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్‌కు శు భాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ అల్లూరి సంతోష ఆంజనేయులు మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు. సాయి పేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం" అని



అన్నారు. ఈ కార్యక్రమంలో వట్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ జోషి, నరేందర్ రెడ్డి, పరమేశ్వర్ పటేల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయి బాబా, మురవెల్లి మాజీ ఉపసర్పంచ్ బసవరాజు, మంతూరి రాజు, సాయి పేట గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోర్పోల్ విష్ణు, మాజీ సర్పంచ్ గోపాల్, కదిరాబాద్ సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంటూరి విజయ్, బిడ్డ కన్నే బసవరాజు, కోర్పోల్ వీరన్న, కర్చర్ల శ్రీశైలం, నల్లవల్లి అడిగప్ప, భాస్కర్, నాగరాజ్ యాదవ్, నాగులపల్లి సర్పంచ్ నరేష్ గౌడ్, పల్వాట్ల సర్పంచ్ మహిపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వట్పల్లి మండల సర్పంచులను ఘనంగా సన్మానం

**– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోష్**

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4జనవరి

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలో నూతనంగా గెలుపొందిన భూత్కూర్ గ్రామ సర్పంచ్ వజనాల విశ్వాస్, దరఖాస్తు పల్లి సర్పంచ్ సురేఖ సత్యనారాయణ గౌడ్, సాయిపేట్ గ్రామ సర్పంచ్ సంతోష అంజయ్యకు ఆదివారం ఘనంగా అభినందన సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా వట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జ్యోషి వారిని వేదికపై ఆహ్వానించి శాలువాలతో గౌరవించారు. ప్రతాప్ రమేష్ జ్యోషి








మాట్లాడుతూ, cనూతనంగా ఎన్నికైన సర్పంచులందరికి మా పార్టీ తరఫున శు భాకాంక్షలు. వారు తమ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు ్ళతారని ఆశిస్తున్నాముc అని తెలిపారు. సభలో వివిధ సర్పంచులు, మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచుల విజయాన్ని ఉత్సాహంగా అభినందించారు.

# తెలంగాణ జర్నలిస్టుల అక్రెడిటేషన్‌లో లోపాలపై ఆందోళన

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4జనవరి

తెలంగాణలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ వ్యవస్థలో తీవ్ర లోపాలు ఏర్పడటం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో ఆందోళనను సృష్టిస్తోంది. ఇది కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదు, ప్రజాస్వామ్య సమాజంలో జర్నలిస్టుల పాత్రకు అధికారిక గుర్తింపు అని తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు డా. జితేంద్ర రావు తనుగుల తెలిపారు. డా. జితేంద్ర రావు తనుగుల వ్యాఖ్యలో, ప్రస్తుత అక్రెడిటేషన్ వ్యవస్థలో రీన్యూయల్ మరియు కొత్త దరఖాస్తుల



పరిశీలనలో తీవ్ర ఆలస్యాలు, పారదర్శకత లోపం, స్పష్టమైన మార్గదర్శకాలు లేమి వృత్తిపరమైన సమస్యలకు దారితీస్తున్నాయి. గ్రామీణ, జిల్లా కేంద్రాలు, డిజిటల్ మరియు చిన్న ప్రచురణల్లో పనిచేసే వందలాది జర్నలిస్టులు అన్యాయానికి గురవుతున్నారు. ఇది స్వతంత్ర జర్నలిజంపై ప్రభావం చూపుతూ ప్రెస్ స్వేచ్ఛను దెబ్బతీస్తోందిc అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టమైన, పారదర్శక అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించి, దరఖాస్తుల పరిశీలనకు గడువులు నిర్ణయించాలి, జర్నలిస్టుల ప్రాతినిధ్యంతో కమిటీలు ఏర్పాటు చేయాలి, అలాగే ఫ్రీలాన్స్, డిజిటల్, గ్రామీణ జర్నలిస్టులకు సముచిత గుర్తింపు ఇవ్వాలని డా. జితేంద్ర చెప్పారు. ఆయన వత్తిచ్చిన మరో ముఖ్య అంశం: cజర్నలిస్టులు ప్రత్యేక హక్కులు కోరడం కాదు, వారి బాధ్యతకు తగిన గుర్తింపు మాత్రమే కోరుతున్నారు. అక్రెడిటేషన్ సమస్య పరిష్కారం ప్రజాస్వామ్య బాధ్యతగా ప్రభుత్వం భావించాలి అని స్పష్టం చేశారు.

# ఇచ్చిన హామీ మేరకు... రేషన్ పంపిణీ సదుపాయం ఏర్పాటు

జనవరి 04 ,అనంతగిరి (సందేశం టైమ్స్):



అనంతగిరి మండలం పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ఇచ్చిన హామీ మేరకు రంగాయిగూడెం గ్రామంలో రేషన్ పంపిణీ సదుపాయం ఏర్పాటు చేసి ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. పాలవరం వెళ్లి రేషన్ తీసుకురావడానికి ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని వారి ఇబ్బందుల దృష్ట్యా పంపిణీ సదుపాయం అందుబాటులోకి తెచ్చామని సర్పంచ్ నరేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి, భానోత్ బాబు నాయక్ మట్టపల్లి రామకోటయ్య బెల్లంకొండ అంజయ్య ఉన్నారు.

# సర్పంచ్ సురేఖ సత్యగౌడ్ అభినందన మహోత్సవ సభ ఘనంగా నిర్వహణ

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 4జనవరి

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని దరఖాస్తు పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్ సురేఖ సత్యగౌడ్ గారికి ఆదివారం ఘనంగా అభినందన మహోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌కు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి విశేష సేవలందించిన గ్రామ పెద్దలను వేదికపైకి ఆహ్వానించి శాలువాలతో గౌరవించగా, సభకు



హాజరైన వారందరికీ విందు ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కాంగ్రెస్ యువ, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్‌కు శు భాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ సురేఖ సత్యగౌడ్ మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు. దరఖాస్తు పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి, నరేందర్ రెడ్డి, పరమేశ్వర్ పటేల్, ఖాదిరాబాద్ సర్పంచ్ ఈశ్వరయ్య, నాగులపల్లి సర్పంచ్ నరేష్ గౌడ్, పల్వాట్ల సర్పంచ్ మహిపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాతో పాటు నడిచే వారికి మాత్రమే అవకాశం ఉ శెట్టి వెంకటేష్ గౌడ్

సందేశం టైమ్స్ :

సమాజంలో మార్పు రావాలంటే మాటలు కాదూ ధైర్యం, పట్టుదల, నిజాయితీ అవసరం. ఈ మూడు లక్షణాలు తనలో కలిగి, తనతో పాటు నడిచే వారినే ముందుకు తీసుకెళ్లే వ్యక్తి శెట్టి వెంకటేష్ గౌడ్. "నేను గెలుస్తాను" అనే నమ్మకంతో మాత్రమే కాదు, నాతో పాటు వచ్చే వారిని కూడా గెలిపించాలి అనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఏ పని చేపట్టినా దానిని పర్ఫెక్ట్‌గా చేయడం,
తనతో పని చేసే వారికి ఆ పని యొక్క సబ్జెక్ట్‌ను నేర్పించడం ఆయన ప్రత్యేకత.
ఇది ఆయనతో పని చేసిన చాలామందికి తెలిసిన సత్యం. మొండితనం ఆయనకు బలహీనత కాదూ పని పూర్తయ్యే వరకు నిద్ర కూడా పోని పట్టుదల ఆయన బలం.



అది వ్యక్తిగత జీవితం అయినా, వృత్తి అయినా ఉఫలితం వచ్చే వరకు ఆగని మనస్తత్వమే ఆయన విజయానికి మూలం. ఇప్పుడా పట్టుదలని, ఆ ధైర్యాన్ని సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మంచిఉచెడు అంశాలపై పోరాటానికి అంకితం చేస్తున్నారు. సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక ద్వారా ప్రజలకు నిజాలను చేరవేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నారు.
సమాజంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించడానికి, నిజం కోసం నిలబడడానికి, ప్రజల గొంతుకగా మారడానికి సిద్ధంగా ఉన్న యువతిఉయువకులకు ఇదే ఆహ్వానం. నాతో పాటు నా జర్నీలో నడవడానికి సిద్ధమైతే మాత్రమే అవకాశం.
పోరాటానికి సిద్ధమైతే గెలుపు మీ వెంటనే ఉంటుంది. సంప్రదించండి:
శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈఓ ఉ సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక సెల్ : 9052045435

# మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ తమ్మలి రాజు

సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గం ఇంచార్జి 4జనవరి

స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇటికేపల్లి గ్రామ సర్పంచ్ తమ్మలి రాజు నిలబెట్టుకున్నారు. గ్రామంలో నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రెండు వారాల్లోపే కార్యరూపంలోకి తెచ్చి, ఆదివారం కొత్తగా బోర్‌వెల్ వేయించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తమ్మలి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎలాంటి భేషజాలకు పోకుండా అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. బోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రోళ్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, పాంపాడ్ రాజు, పి.ప్రకాశ్, కె.చంద్రశేఖర్, మేత్రి పెంటన్న, మైత్రి విటల్ గొండ, తట్టిపల్లి వీరారెడ్డి, బోజిరెడ్డి పాండురంగారెడ్డి, ఆకుల విఠన్న, దూదేకుల గున్ను మియా, ఆకుల



పండారినాథ్, కమ్మరి నర్సింహులు, దూదేకుల హైమద్, జూకంటి సుభాష్, కె.నాగేశం, పి.అశోక్, ఎస్.సంజీవ్, ఎం.విజయ్, పాషామియా, నాగారం దత్తు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డులు సాధించాలి.

**– సర్పంచ్ లకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పిలుపు**



సందేశం టైమ్స్:
గ్రామాలను అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డు లు సాధించి సర్పంచ్ లు ప్రజల మన్ననలను పొందాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్) ఆధ్వర్యంలో దొమకొండ లోని బెతెల్ అనాధ ఆశ్రమంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 195 వ జయంతోత్సవం సందర్భంగా శనివారంనాడు దొమకొండ,బీబీపేట్ సర్పంచ్ లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే,అంబెద్కర్ చిత్ర పటాలకు కమిషన్ చైర్మన్ పూల మాలలు వేశారు.అనంతరం సర్పంచ్ లను,జర్నలిస్టులను ,అధికారులను చైర్మన్ సన్మానించారు. ఈ సందర్ంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హమి పథకం నిధుల ద్వారా అంగన్ వాడి భవనాలు,పాఠశాలలకు ప్రహరి గొడలు,స్మశాన వాటికలు పల్లెపకృతి వనాల కొసం తీర్మానం చేసి యంపిడిఒ ద్వారా ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు చేసుకొవాలన్నారు.భారత దేశ మొట్టమొదటి మహిళ టిచర్ సావిత్రి బాయి పూలే బాటలో ప్రయాణించి గ్రామాలలో డ్రాపౌట్ లు లేకుండా పిల్లలందరు బడిలో వుండె విధంగా చూడలన్నారు. సర్పంచ్ లకు బాధ్యతలు ఎక్కువ అన్ని ప్రజాప్రతినిధులలో సర్పంచ్ లకే చెక్ పవర్ వుందని అధికారాలను ఉపయోగించుకొని బాధ్యతలను నేరవర్చలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో అసమానతలు లేకుండా సమానత్వ గ్రామాలుగా మార్చాలన్నారు. స్థానిక పత్రిక విలేకరులకు సన్మానం ఛేశారు ఈ కార్యక్రమం లో యంపిడిఓ ప్రవీణ్, తహసీల్దారు సుధాకర్, దాస్ఎల్లం, జాతీయ మదర్ తెరిస అవార్డు గ్రహిథ విక్టోరియ సుగున, సర్పంచ్ ల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు,, అనాధ ఆశ్రమ నిర్వాహకుల సందీప్ సంపత్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యలు కె.వై.గంగాధర్ ,, డిబిఎఫ్ నాయకులు తలారి ప్రభాకర్,రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మన జాతీయ భద్రత

**– ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్**




సందేశం టైమ్స్:
ఈ రోజు రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా సిపి ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్ లకు, ద్విచక్ర వాహన దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పైన అవగాహన సదస్సు కల్పించటం జరిగింది. అదే విధంగా ఆటో డ్రైవర్లు పరిమితి కి మించి ప్యాసింజర్స్ ను ఎక్కించుకోకూడదు, యూనిఫామ్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఆర్మూర్ టౌన్ సీఐ సత్యనారాయణ గౌడ్,ట్రాఫిక్ ఎస్ఐ రఘుపతి పాల్గొనడం జరిగింది.

# నిరుపేద కుటుంబానికి వారాహి ఫౌండేషన్ అండ

సందేశం టైమ్స్:



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన అందెశ రమేష్ఉభాగ్యలక్ష్మ దంపతుల కుమారుడు అభిరామ్ క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని వారాహి ఫౌండేషన్ ప్రతినిధులు పరామర్శించారు.వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్, డైరెక్టర్లు కలిసి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారాహి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షడు కుడికాల భాస్కర్, డైరెక్టర్లు చిలుకమారి శ్రీనివాస్, జినుకల లక్ష్మణరావు పటేల్, ఇప్పకాయల సాగర్, మమునూరి ప్రవీణ్, తుని సమ్మయ్య, కొత్తూరి జీవన్, మాడుగుల సురేష్, సంఘాల రాజు, మైస కొమురయ్య, ఎడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల ఉప-సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నా

**– ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్ గారు**
**– మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాఎఎ.చంద్రశేఖర్ గారు**







సందేశం టైమ్స్:
న్యాలకల్/ముంగి చౌరస్తా ఖా=ఖ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డాఎఎ.చంద్రశేఖర్ గారు పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షమా పథకాలను మీ గ్రామాలలో ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అందరికి అందించే బాధ్యత నేను తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి గారు,కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి గారు,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, మాక్సూద్ అహ్మద్ గారు,నరసింహా రెడ్డి గారు,జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి గారు,ఏ.యం.సి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ గారు, సామెల్ గారు, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ గారు, ాాజా ఛైర్మెన్ సిద్ధిలింగయ్య స్వామి గారు,మాజీ ఎంపీటీసీ అశోక్ గారు,రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి గారు, కాంగ్రెస్ నాయకులు హెగ్గెల్లి రాములు గారు,శుక్లవర్ధన్ రెడ్డి గారు,జేజే జావీద్ గారు,ఖాజా గారు,మొయిజ్ గారు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షరాలు అస్మా తబస్సుమ్ గారు,తదితరులు పాల్గొన్నారు..

# వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఆపాలి

**– సీఐటీయూ ధర్నా**




సందేశం టైమ్స్:
వెనిజులాపై అమెరికా చేపట్టిన దురాక్రమణ చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కాజీపేట మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్ మాట్లాడుతూ, వెనిజులాలో ప్రభుత్వ మార్పు లక్ష్యంగా అమెరికా గత కొన్ని వారాలుగా ఆ దేశ చుట్టూ సైనిక, నావికా దళాలను మోహరించిందన్నారు. డిసెంబర్ 2025 మొదటి వారంలో ప్రకటించిన అమెరికా జాతీయ భద్రతా వ్యూహం ద్వారా పశ్చిమార్ధగోళంపై ఆధిపత్యం సాధించాలనే అసలైన ఉద్దేశ్యం బయటపడిందని విమర్శించారు. వెనిజులాతో పాటు నికరాగువ, క్యూబాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్నారు. అమెరికా వెంటనే తన దురాక్రమణను ముగించి, కరేబియన్ సముద్ర ప్రాంతం నుంచి దళాలను ఉపసంహరించుకోవాలని, లాటిన్ అమెరికాను శాంతి ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెనిజులాపై దాడులను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం చేయాలని, అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని కోరారు. భారత ప్రభుత్వం కూడా ఈ దాడులను ఖండిస్తూ స్పష్టమైన ప్రకటన చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు రామంచ సారంగపాణి, విక్రమ్, రాస మల్ల వెంకటస్వామి, ఎండి హజారుద్దీన్, రాకేష్, బస్కే శంకర్, రాజు, రాజుపాల్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి సంక్రాంతి క్రీడోత్సవాలు

**– 20వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ**



సందేశం టైమ్స్:
కామ్రేడ్ గట్టు లింగారెడ్డి, కన్నెబోయిన సాంబయ్య, కడారి వెంకన్న స్మారకార్థంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 20వ వార్షికోత్సవ గీసుగొండ మండల స్థాయి సంక్రాంతి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కొమ్మాల గ్రామంలో శనివారం డివైఎఫ్ఐ కొమ్మాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీల కరపత్రాలను డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980లో ఏర్పడి నాటి నుంచి విద్య, ఉపాధి హక్కుల కోసం ఉద్యమాలు సాగిస్తున్న యువజన సంఘం అని తెలిపారు. గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్, క్యారం బోర్డు డబుల్స్, చెస్, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. “మా దేహం ముక్కలైనా దేశం ముక్కలు కానివ్వం” అనే నినాదంతో కులఉమత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా, దేశ సమైక్యతఉసమగ్రతల కోసం డివైఎఫ్ఐ పోరాడుతోందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన నిధులు కేటాయించకపోవడం వల్లే దేశం అంతర్జాతీయ వేదికలపై వెనుకబడుతోందని విమర్శించారు. ప్రతి మండలానికి ఒక క్రీడాస్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ డివైఎఫ్ఐ నాయకులు, సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు తోగిటి బ్రహ్మాచారి మాట్లాడుతూ కొమ్మాల గ్రామంలో 1993 నుంచి నిరంతరంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు ఆర్థికంగా, నైతికంగా సహకరించాలని కోరారు.

**క్రీడోత్సవ వివరాలు:**

- ప్రారంభం: 14-01-2026 ఉదయం 10:00 గంటలకు
- ఎంట్రీ ఫీజు చివరి తేదీ: 13-01-2026 ఉదయం 11:00 గంటల వరకు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు కొండం రాజకుమార్, జక్కుల రాజకుమార్, ఉపాధ్యక్షులు కడారి శేషాద్రి, మైల విష్ణు తేజ, సహకార దర్శులు కడారి మహేష్, గాదం చరణ్, సభ్యులు తంగేళ్ల పెల్లి అభిలాష్, డి.భరత్, ఎస్.సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మన దేవాలయాల అభివృద్ధిపై పక్క రాష్ట్రం నాయకులకు ఉన్న శ్రద్ధ మన నాయకులకు లేదా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేష్ వర్మ

సందేశం టైమ్స్:
మన రాష్ట్ర దేవాలయాల అభివృద్ధి పై పక్క రాష్ట్రం నాయకులకు ఉన్న శ్రద్ధ మనరాష్ట్ర ప్రభుత్వ నాయకులకు లేదా అని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేష్ వర్మ అన్నారు ఆదివారం జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం రాజక్క పల్లె గ్రామ వాస్తవ్యులు మాజీ వెలగటూర్ ఏఎంసీ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వెలగటూర్ ఎంపీటీసీ సభ్యులు పత్తిపాక వెంకటేష్ వర్మ ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవాధాయ శాఖ మంత్రి ఉన్నట్టా, లేనట్టా

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఒక్కసారి ఆలోచించాలి? ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మీద చర్చ మొదలైందని ప్రజలు మాట్లాడుతున్నారని ఇటీవల కొండగట్టు అభివృద్ధి పనులలో పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు దేవాలయ అభివృద్ధి కొరకు సూమారు 35 కోట్లతో మండపం మరియు సత్రంకు శంకుస్థాపన చేయటం ఈ నిధులు టి టి డి ద్వారా మంజూరు చేయటం ఈ కార్యక్రమానికి మన తెలంగాణ రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి లక్ష్మణకుమార్ మరియు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పాల్గోనడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా కానీ మన రాష్ట్ర దేవధాయ శాక మంత్రి కొండ సురేఖ రాలేదు ఈ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనలేదు.ఒక దేవధాయ శాక మంత్రి స్థానం లో కొనసాగుతు దేవాలయాలు సంధర్శించకపోవటం పై భక్తులు అసహనం తెలియజేస్తున్నారని .మన దేవాలయల అభివృద్ధిపై పక్కా రాష్టం నాయకులకు ఉన్న శ్రద్ధ మన నాయకులకు లేకపోవటం సిగ్గు సేట్ అని ఎలా మన రాష్ట్ర దేవాలయాలను అభివృద్ధి చేయాలి అని అనుభవం లేకపోవటం కానీ ఆలయాలు ధర్శనం చేసుకోకపోవటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు రానున్న తెలంగాణ రాష్ట్రంలో పుష్కారాలకు వచ్చే భక్తులకు కనిసం సౌకార్యాల దృష్ట్యా ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మన రాష్ట్ర దేవాదాయశాఖ ధర్మాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ మన ఆలయాలు సందర్శించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించి బారిగ నిధులు తిసుకోచ్చే బాద్యత మన రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ప్రముఖ పుణ్యక్షత్రాలు వేములవాడ రాజరాజేశ్వర స్వామి,కొండగట్టు ఆంజనేయ స్వామి మరియు ధర్మపురి లక్ష్మ నరసింహ స్వామి కోటిలింగాల తొలి శాతవాహనుల రాజధాని శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి దేవాలయం లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎంతొ పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చాయని తెలియజేస్తూ అలయాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనతో ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు ఎమ్మెల్యేలకు కు ఎంపీ లకు వణుకు పుట్టింధని రానున్న రాజకీయాలలో ఈ చర్చ జరుగుతున్నదని తెలియజేసారు.ఇప్పటికైనా నాయకులు మంత్రులు అధికారులకు అదేశాలు



జారిచేసి నిత్యం ప్రజలలో ఉండాలనీ ప్రజలు కోరుకుంటున్నారని తెలియ జేసారు. గత ప్రభుత్వం హయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పుష్కరాలు విజయవంతం చేయడం జరిగిందని రాష్ట్ర అభివృద్ధిపై శ్రద్ధ చూపారని . అలాగే ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల యుద్ధం మానేసి రాష్ట్ర అభివృద్ధి సంక్షమంపై దృష్టి పెట్టాలని కోరారు

# బొప్పన్ పల్లి గ్రామంలో నూతన వెంచర్ ప్రారంభించిన సర్పంచ్

సందేశం టైమ్స్:



జార సంగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామంలో ఇటీవల డెవలప్మెంట్ వెంచర్ ఏర్పాటులో భాగంగా ఈరోజు ప్రెస్టేజ్ పార్క్ రాయల్ రైడ్జ్ వారి ఆధ్వర్యంలో ప్రశాంత్ గారి డ్రీమ్ ప్రాజెక్ట్ ఈరోజు బొబ్బన్ పల్లి గ్రామంలో సర్పంచ్ అమృత్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా జరాసంగం మండలంలో మండలానికి వన్ అండ్ ఆఫ్ కిలోమీటర్స్ మరియు నిమ్స్ ప్రాజెక్ట్ దగ్గరలో డెవలప్మెంట్ ఏరియా కాబట్టి గ్రామీణ ప్రాంతానికి అనుకూలంగా సేల్స్ చేయడం జరుగుతుంది మన గ్రామ అభివృద్ధికి మరియు ప్రతి ఒక్కరికి అనుకూలంగా ప్లాట్స్ సెల్ చేయడం జరుగుతుంది. గ్రామ అధికారులు గ్రామ ప్రజలు సహకరించి ప్రతి ఒక్కరు డెవలప్మెంట్ సహకరించాలని ప్రసాద్ గారు కోరడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ మండల మైనార్టీ అధ్యక్షడు సయ్యద్ షకిల్ మాజీ సర్పంచ్ బాలయ్య వివిధ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.